18 వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 12 మార్చి 2025 : పేజీలు 8

## రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు...

### ఘన స్వాగతం - వీడ్కోలు

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

సత్యసాయి జిల్లా కదిరిలోని శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో సోమవారం రాత్రి 12 గంటలకు కడప విమానాశ్రయానికి రాష్ట్ర హెచ్ఆర్డీ, ఐటి ఎలక్ట్రానిక్, కమ్యూనికేషన్, ఆర్టిజిస్ శాఖా మంత్రి నారా లోకేష్ చేరుకున్నారు. ఆయనతో పాటు విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ లకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కడప విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, మిగతా 2పేజీలో






## అడ్డుగోలుగా

● అమాయక రోగులే పెట్టుబడి..

# ఆసుపత్రులు

- యథేచ్ఛగా కొనసాగుతున్న క్లినిక్‌లు..నర్సింగ్ హోమ్‌లు
- అనుమతులు లేకుండానే సర్జరీలు, అబార్షన్‌లు..
- ప్రొద్దుటూరులో మరో ఆసుపత్రి సీజ్
- నర్సులే వైద్యులుగా మారి ప్రమాదకరంగా కాన్పులు
- ఆర్డీవో సాయిశ్రీ సీరియస్.. కలెక్టర్‌కు నివేదిక

**కడప బ్యూరో, మేజర్‌న్యూస్ :**

జిల్లాలో అనుమతులు లేని ఆసుపత్రులు అడ్డగోలుగా కొనసాగుతున్నాయి. ఆర్ఎంపీలే స్పెషలిస్టులుగా చెలామణి అవుతున్నారు. నర్సులు.. ఆసుపత్రి సిబ్బందే డాక్టర్ల అవతారమెత్తి సర్జరీలు, అబార్షన్‌లు చేసేస్తున్నారు. క్లినిక్‌లు.. ఆసుపత్రులు.. నర్సింగ్ హెూమ్ అంటూ బోర్డులు పెట్టి యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. రోగుల ప్రాణాలతో చెలగాటమడుతున్నారు. ఇటీవల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు కుప్పలుతెప్పలుగా ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రొద్దుటూరులో రెండు ఆసుపత్రులను అధికారులు సీజ్ చేశారు. కడపలో ఇంటినే క్లీనిక్‌గా మార్చి ఆపరేషన్లు చేస్తున్న సెంటర్‌పై దాడులు నిర్వహించారు. ఇలా చెప్పుకుంటూ పోతే అధికారుల కళ్లు కప్పి నకిలీ నర్సింగ్ హెూమ్‌లు, కీనిక్‌లు బహిరంగంగానే కొనసాగుతున్నాయి. గ్రామీణులను, అమాయక ప్రజలను బురిడీ కొట్టించి వైద్యం పేరుతో నకిలీలు భారీగానే దండుకుంటున్నారు. అక్కడక్కడ రోగుల ప్రాణాలు హరీ అంటున్నా అవి వెలుగులోకి రావడం లేదు. 2లో

### వినియోగదారులకు

## నాణ్యమైన సేవలు అందించాలి

### జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్.రమణ



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్.రమణ ఖాజీపేట విద్యుత్ సిబ్బందితో మంగళవారం నాడు ఖాజీపేటలో సమావేశం నిర్వహించారు. ముందుగా ఖాజీపేట విద్యుత్ కేంద్రం లోని విద్యుత్ లైన్లు, చుట్టుపక్కల ట్రాన్స్ఫార్మర్లను, వివిధ చోట్ల విద్యుత్ తీగలనుక్షేత్రస్థాయిలో స్వయంగా తిరిగి పరిశీలించి తక్కువ ఎత్తులో మిగతా 2పేజీలో

## తొలగింపులో తొందరేలా ..!

- ◆ అనాధలకు ఆశ్రయం కల్పించేభవనాలు తొలగింపు.
- ◆ నిర్మాణాలు చేపడుతున్న అధికారులకు వినపడలేద.
- ◆ భవనాలు తొలగించడం అంటే హిందూ మనోభావాలు దెబ్బతీయటమే.
- ◆ తొలగించవద్దని ప్రాధేయబడిన కనుకరించని అధికారులు.
- ◆ ఆందోళనలనడమే భవనాలు తొలగించిన అధికారులు.



**బద్వేల్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా కాశీనాయన మండలం మహా పుణ్యక్షేత్రమైనటువంటి జ్యోతి క్షేత్రం నందు 20 సంవత్సరాల కిందట అనాధలకు భక్తులకు ఆశ్రయం కల్పించేందుకు ఏర్పాటు చేసుకున్న భవనాలను అటవీశాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, పోలీసు అధికారుల ఆధ్వర్యంలో బలగాలతో శుక్రవారం జ్యోతి క్షేత్ర పరిసర ప్రాంతంలో ఉన్న భవనాలను కూల్చివేశారు. వివరాల్లోకి వెళితే కాశీనాయన మండలం జ్యోతి క్షేత్రంలో కాశినాయన అనే సాధువు ఏళ్ల సంవత్సరాల తరబడి చిన్న కుటీరం ఏర్పాటు చేసుకొని ధ్యానం అప్పటివరకు ఆ ప్రదేశం అంతా ఫారెస్ట్‌కు లోబడి కాలక్రమేణ కాశీనాయనను దర్శించుకున్న భక్తులు అధిక సంఖ్యలో ఆ క్షేత్రానికి వెళ్లి ఆయన ఆశీస్సులు కాశినాయన పట్ల ప్రజలు భక్తి భావాలతో దేవునిలా పూజించకండి ఆయన ఆశీస్సులు పొందేవారు. కాశినాయన నంద్యాల జిల్లాలో నూతనదేవస్థానం నందు దేవదామూర్తులను ప్రతిష్టించేందుకు వ్యవస్థండగా కాశినాయన మిగతా 2పేజీలో

# రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు...

(మొదటి పేజీ తరువాయి)

డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్, కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు, నేతలు భూపేష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, ఇతర అధికారులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి వారికి ఘన స్వాగతం పలికారు. కాగా.. విమానాశ్రయం లాంజ్ లో రాష్ట్ర మంత్రి నారా లోకేష్, సత్యప్రసాద్ లు అందరినీ ఆప్యాయంగా పలకరించిన అనంతరం విమానంలో విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో అధికారులు, నేతలు, ప్రముఖులు తదితరులు మంత్రులకు ఘన వీడ్కోలు పలికారు.

## ఉపాధ్యాయులను భయబ్రాంతులకు గురిచేయవద్దు

**ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ కూసెట్టి పాల కొండయ్య,జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్**



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెడుతున్న మోడల్ స్కూల్స్ పై విద్యా కమిటీల ద్వారా (ఎంఎస్‌సి) తీర్మానాలు తీసుకు రావాలని, అలా కాని పక్షంలో మీరు కలెక్టర్ చాంబర్ వెళ్ళి వివరణ ఇచ్చుకోవలసి వస్తుందని మైదుకూరు మండల విద్యాశాఖాధికారి అనడం, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయలను భయభ్రాంతులకు గురి చేయడం తగదని రాష్ట్రపాధ్యాయ సంఘం (ఎస్టీయు) తీవ్రంగా ఖండిస్తోంది. మోడల్ పాఠశాలలను నూతనంగా తీసుకు రావడం కొరకు కొన్ని పాఠశాలలు మూత పడే అవకాశం ఉన్నదని, తర్వారా బడుగు బలహీన వర్గాల పిల్లలు విద్యకు దూరం అయ్యే అవకాశం కలదని పేర్కొన్నారు.పాఠశాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఎంఎస్‌సి కమిటీల సమావేశాలు నిర్వహించిన తర్వాత వారి–అభీష్టం మేరకు ఏదైతే తీర్మానం చేస్తారో వాటిని పరిగణనలోనికి తీసుకోవాలని తెలిపినారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఎంఎస్‌సి కమిటీలు విలీనం కావడానికి వ్యతిరేకంగా ఉన్నప్పటికీ, ఉపాధ్యాయుల పై ఒత్తిడి తెచ్చి అనుకూలంగా తీర్మానాలు తీసుకొనిరావాలని భయభ్రాంతులకు గురిచేయడం తగదని తెలిపారు. ఈ విలీన ప్రక్రియలో హైవేలు, వాగులు వంకలు, చెరువులు తదితరమైనవి అడ్డుగా వున్న పక్షంలో వాటిని విలీనానికి తీర్మానించకూడదన్నారు. అనంతరం ఎంఈఓ పద్మలత, నరహరి శర్మకి వినతి పత్రం అందజేశారు. జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ జి.మల్లేశ్వరరెడ్డి, ఎస్టీయు నాయకులులు కె. వెంకటేశ్వర్లు, రవీంద్రారెడ్డి, బి.కె. సురేష్, యం.మునెయ్య మీర్ సాబ్, ఎస్టీయు నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా ఆసుపత్రులు

(మొదటి పేజీ తరువాయి)



అసుపత్రులు, క్లీనిక్‌లను ఏర్పాటు చేయాలంటే అన్ని అర్హతలు కలిగిన వైద్యులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. వైద్యుని అర్హతలు, కీనిక్ ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, మౌళిక వైద్య వసతులు, వారి వద్ద పని చేసే సిబ్బంది వివరాలు, వారి విద్యార్హతలు వంటివి వైద్యశాఖకు తెలియచేయాలి. ఆసుపత్రులలోని నోటీస్ బోర్డులలో కూడా వైద్యుల వివరాలు, అందించే వైద్యసేవలు వంటివి స్పష్టంగా పొందుపరచాలి. కానీ, కొంత మంది వైద్యులు ఇవేమీ పట్టించుకోవడటం లేదు. పట్టణ ప్రాంతాల్లోని ఏదోక సెంటర్‌ను ఎంపిక చేసుకోవటం, అక్కడున్న షాపింగ్ కాంప్లెక్సుల్లో, సంధుల్లోని ఇరుకు గదుల్లోనే క్లీనిక్‌లను ప్రారంభించేస్తున్నారు. ఎటువంటి మౌళిక వసుతులు ఉండవు. పెద్దపెద్ద ఆసుపత్రులలో పని చేసే ప్రముఖ డాక్టర్ల పేర్లను విజిటింగ్ డాక్టర్లుగా వినియోగించుకొని బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. తీరా అక్కడికి రోగులు వెళ్తే ఆర్‌ఎంపీలు, నర్సులు, ఆసుపత్రులలో పని చేసే సిబ్బంది దర్శనమిస్తున్నారు. వచ్చిన రోగులకు ఏవో పరీక్షలు చేయడం డబ్బులు దండుకోవడటం జరుగుతోంది. వారికి తోచిన మందులు రాసివ్వడం చేస్తున్నారు. ఏదైనా ప్రాణమిదికి వస్తే ఇతర ఆసుపత్రులకు పంపించి చేతులు దులుపుకుంటున్నారు. ఎక్కువగా ఆర్‌ఎంపీ డాక్టర్లు, నర్సులే ఈ వ్యవహారాన్ని నడుపుతున్నారు. ఇటీవల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఈ తరహా ఆసుపత్రులపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ ఫిర్యాదుల ఆధారంగా మార్చి 1న కడపలో సూర్యకుమారి అనే ఆర్‌ఎంపీ తన ఇంటినే క్లీనిక్‌గా మార్చుకుని సర్జరీలు, అబార్షన్‌లు చేస్తున్నట్లు తెలియడంతో జిల్లా వైద్యాధికారులు దాడులు చేసి ఇంటిని సీజ్ చేశారు. అక్కడ అబార్షన్ చేయించుకున్న గర్భిణీలను జీజీహెచ్‌కు తరలించారు. అంతకు ముందు కడపలోనే యూనాని ఆసుపత్రి పేరుతో ఇంటిలోనే మందులు తయారు చేసి విక్రయిస్తున్న కేంద్రాన్ని కూడా అధికారులు గుర్తించి సీజ్ చేశారు. ప్రొద్దుటూరులో చిన్నపిల్లల మరణాలకు కారణమైన ఆసుపత్రిపై కూడా అధికారులు ఇటీవల దాడులు నిర్వహించి సీజ్ చేశారు. తాజాగా మంగళవారం ప్రొద్దుటూరు పట్టణం విజయనగరం వీధిలోని ఫ్లోరెన్స్ హాస్పిటల్ వైద్యాధికారులు సీజ్ చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఆసుపత్రిలో నర్సు రాజీ కాన్పులు, అబార్షన్‌లు నిర్వహించడం విశేషం. ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ సాయిప్రసాద్ పేరుతో ఈ ఆసుపత్రి కొనసాగుతోంది. వైద్యాధికారులు దాడులు చేసిన సమయంలో కూడా కొంత మంది గర్భిణీ మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో అధికారులు వెంటనే ఆసుపత్రిని సీజ్ చేశారు. ఈ తరహా ఆసుపత్రులు జిల్లా వ్యాప్తంగా కుప్పలు తెప్పలుగా కొనసాగుతున్నాయి. వీటిపై ఎటువంటి అజమాయిషి పర్యవేక్షణ లేకపోవడంతోనే వీధికొక ఆసుపత్రి పుట్టుకొస్తోంది. అడ్డగోలుగా సర్జరీలు, అబార్షన్‌లు చేస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

### వైద్య సిబ్బందిపై ఆర్డీవో సీరియస్..

ప్రొద్దుటూరు పట్టణంలోని ఫోరెన్స్ ఆసుపత్రిలో ఎటువంటి అనుమతులు లేకుండా కాన్పులు, అబార్షన్‌లు చేస్తుండటంపై జమ్మలమడుగు ఆర్డీఓ సాయిశ్రీ సీరియస్‌గా స్పందించారు. ఆమె మంగళవారం ప్రొద్దుటూరు చేరుకుని సీజ్ చేసిన ఆసుపత్రిని పరిశీలించారు. అక్కడి పరిస్థులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అర్హతలు లేకుండా కాన్పులు చేస్తున్న నర్సు రాజీపై అగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా డివిజనల్ వైద్యాధికారులపై కూడా ఆర్డీవో మండిపడ్డారు. ఇంత బహిరంగంగా అనుమతులు లేని ఆసుపత్రులు కొనసాగుతుంటే ఎందుకు పరిశీలించలేదంటూ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శివప్రసాద్ రెడ్డిని ప్రశ్నించారు. ప్రవేటు ఆసుపత్రులన్నింటిని తనిఖీ చేయాలని ఆర్డీవో ఆదేశించారు. అనంతరం వారాహి ఆసుపత్రిని పరిశీలించారు. ప్రొద్దుటూరులోని ప్రైవేటు ఆసుపత్రులపై జిల్లా కలెక్టర్‌కు ఆర్డీవో సాయిశ్రీ నివేదిక ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

## వినియోగదారులకు
# నాణ్యమైన సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ట్రాన్స్ఫార్మర్లను మరియు విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన సరి చేయాలని ఆదేశించారు.తదుపరి ఖాజీపేట లోని విద్యుత్ కార్యాలయంలో అధికారులతో మరియు సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు , హెచ్చరికలు చేశారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించుటకు అవసరమైన ప్రాంతాలలో కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేసవిలో ఒక్క క్షణం కరెంటు పోయినా ప్రజలు భరించే స్థితిలో లేరు కావున లైన్ల వెంబడి తిరిగి లోపాలను గుర్తించి మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. లైన్లు మరియు ట్రాన్స్ఫార్మర్లకు అడ్డు వచ్చిన కొమ్మలను తొలగించి అంతరాయం లేని నాణ్యమైన నిరంతరం విద్యుత్ ప్రజలకు అందించాలని ఆదేశించారు. రైతుల విద్యుత్ సమస్యలైన ట్రాన్స్ఫార్మర్ ఫీజులు వేయడం, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం వంటి తదితర పనులు పై వెంటనే స్పందించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటూ విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులు చేసి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. వాలిపోయిన స్తంభాలను, లూజు లైన్లను ఎప్పటికప్పుడు సరిచేయాలని ఆదేశించారు. తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకొని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. పనితీరు మెరుగుపడకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరణి కృష్ణ మాట్లాడుతూ వినియోగదారుడు తమ విద్యుత్ సమస్యలపై వచ్చినప్పుడు క్షేత్ర స్థాయిలోని సిబ్బంది, అధికారులు వారితో మమేకమై వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి విద్యుత్ సమస్యలను సావధానంగా విని పరిష్కరించి సంస్థపై వారి సంతృప్తికర స్థాయిని పెంచే విధంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని కోరారు . ఈ సమావేశంలో మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు భరణికృష్ణ , ఖాజీపేట మండల బాధ్య అసిస్టెంట్ ఇంజనీర్ నాగరాజు, లైన్ ఇన్స్పెక్టర్ నారాయణ, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# తొలగింపులో తొందరేలా ..!

(మొదటి పేజీ తరువాయి)



ఉన్నపలంగా మరణించారు ఆయన భక్తులు నరసాపురం గ్రామ సమీపంలోని జ్యోతి క్షేత్రం నందు స్వామివారినీ సమాధి చేసి భక్తులు పూజాదికార్యక్రమాలు నిర్వహించేవారు. స్వామివారిని దర్శించుకునేందుకు ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి రాజకీయ నాయకుడు స్వామివారి దర్శించుము ఆశీస్సులు పొందేవారు. మరణాంతరం సమాధి చేసిన ప్రదేశాన్ని గుర్తింపుగా కాశి నాయన మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ప్రత్యేక కాశీనాయన ఉత్సవాలను ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించేవారు ఉత్సవాలు జరిపించేందుకు లక్షలాదిమంది భక్తులు పాల్గొని ఉత్సవాలను తిలకించేవారు. దాదాపుగా 30 సంవత్సరాల నుంచి అటవీ క్షేత్రంలో ఉన్న కాశనాయన దేవస్థానానికి వచ్చే భక్తులకు ఆశ్రయం కల్పించేందుకు ఏర్పాటు చేసిన భవనాలను ఫారెస్ట్ అధికారులు ఆక్రమించి కట్టారని తొలగిం చడం అంటే భక్తుల మనోభావాలు దెబ్బ తీయడం అని ప్రజలు విమర్శింస్తున్నారు. క్షేత్రంలో భవనాలు తొలగిస్తున్నారు అని తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,కాశినాయన భక్తాదులు, సాధువులు, స్వామీజీలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని కూల్చివేతలను ఆపేందుకు ప్రయత్నం చేశారు. అక్కడ ఉన్న అధికారులు అక్రమ కట్టడాలను కూల్చివేయడం ఆపటం కుదరదని కావాలంటే పై అధికారుల దగ్గర నుంచి కూల్చివేయకుండా ఆపడానికి స్టే ఆర్డర్ తెచ్చుకోవాలని తెలిపారు. కాదని అడ్డుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.అక్కడికి వచ్చిన బ్రహ్మంగారి మఠం అచలనంద ఫీఠాధిపతులు విరజానంద స్వామి మాట్లాడుతూ..జ్యోతి క్షేత్రములో నిత్యం వందలాది మందికి అన్నదాన కార్యక్రమాలు చేసే నిలయమని అధికారులు కాసినాయన క్షేత్ర భవనాలను కూల్చడం తగదని, మాకు కొంత సమయం ఇవ్వండి అని అధికారులను చేతులెత్తి వేడుకున్నారు .ఇక్కడ ఉన్న కట్టడాలు అధికారులు,కాసినాయన భక్తులు ఇచ్చిన విరాళాలతో నిర్మించిన భవనాలని వాటిని కూల్చి భక్తుల మనోభావాలు దెబ్బతియ్యవద్దన్నారు. అనంతరం ప్రజలు సాధవులు మాట్లాడుతూ ధార్మిక సంస్థలకు బోర్డు ఏర్పాటు చేస్తానని చెప్పిన మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉన్న ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఈ విధంగా భక్తుల మనోభావాలు దెబ్బతినేలా చేస్తుంటే మాలాంటి సాధువులకు స్వామీజీలకు మీ మీద మీ ప్రభుత్వం మీద నమ్మకంకోల్పోతున్నామన్నారు. ఇప్పటికైనా జ్యోతి క్షేత్రాన్ని రక్షించి భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా కాపాడాలని వేడుకుంటున్నామన్నారు.

## విలీన ప్రక్రియను నిలిపివేయండి : ఫ్యాప్టో నాయకులు

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్.** ఎస్ఎంసి మరియు ఉపాధ్యాయుల ఆమోదం లేకుండా పాఠశాలల విలీన ప్రక్రియ చేపట్టరాదని పోరుమామిళ్ల మండల విద్యాధికారి బాల అంకిరెడ్డికి ఎంఆర్సి వద్ద ఫ్యాప్టో నాయకులు వినతి పత్రం అందజేశారు.



## నేడు పంచాయతీ కార్యాలయంలో - ఒక్క రోజు ట్రైనింగ్ క్లాస్..

**వల్లూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వల్లూరు మేజర్ పంచాయతీ కార్యాలయంలో 5 మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలకు, ఈవో పీఆర్డీలకు పంచాయతీ కార్యదర్శులకు గ్రీన్ అంబాసిడర్లకు చెత్త పొడి, చెత్త పైన ఒక్కరోజు ట్రైనింగ్ క్లాస్ నిర్వహించడం జరుగుతుందని వల్లూరు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మండల పరిధిలో ఐవి ఆర్ ఎస్ కు ఎంపికైన వల్లూరు, తోళ్లగంగన్నపల్లె, అంబవరం, కుమారునిపల్లె, లెబాక పంచాయితీ కార్యదర్శులకు, క్లాప్ మిత్ర, క్లాప్ షెడ్ నిర్వాహకులకు కార్యక్రమం జరుగుతుందన్నారు.



## నిరుద్యోగ వ్యతిరేక సదస్సును జయప్రదం చేయండి - సిపిఎం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** ఈనెల 14వ తేదీన కడప యుటిఎఫ్ కార్యాలయం నందు జరిగే నిరుద్యోగ వ్యతిరేక సదస్సులు జయప్రదం చేయాలని సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన కడప నగరంలోని యుటిఎఫ్ కార్యాలయం నందు జరిగే నిరుద్యోగ వ్యతిరేక సదస్సుగు నిరుద్యోగ యువతి యువకులు హాజరు కావాలన్నారు. ప్రస్తుతం దేశంలో నిరుద్యోగ సమస్య తారస్థాయికి చేరిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతీ యువకులకు పనులు లేక వలసపోవడం జరుగుతుందన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నిరాశ నిస్పృహలకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దేశంలోనే 50% మంది ప్రజల్లో కేవలం 3/. సంపద మాత్రమే ఉందని ప్రజల జీవన ప్రమాణాలు బాగా తగ్గాయి అన్నారు%ఎ% బిజెపి పాలకులు యువతకు ఉపాధి కల్పించకుండా మతోన్మాదం వైపు మళ్లించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మూడవసారి ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ ప్రతి సంవత్సరం కోటి మందికి ఉద్యోగాలు కల్పిస్తానన్నారు. మేక్ ఇన్ ఇండియా అనే నినాదం బూటకమని చెప్పారు. అగ్నిపత్ పేరుతో సైన్యంలో కూడా కాంట్రాక్ట్ ఔర్ సోర్సింగ్ రిక్రూట్మెంట్ అనేది దేశ భద్రతకు ప్రమాదంగా మారిందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గుండాల శ్రీనివాసులు కసులూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం జరిగేలా చూడండి సార్

### ఎమ్మార్వోకి వినతి పత్రం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామస్తులు మాకు న్యాయం చేయండి అంటూ పులివెందుల ఎమ్మార్వోకి వినతి పత్రాన్ని అందించారు. వివరాలకు వెళితే పులివెందుల మండల పరిధిలో ఈ కొత్తపల్లి గ్రామంలో సర్వేనెంబర్1146లో 2011 సంవత్సరంలో రెవెన్యూ వారు 53 ప్లాట్లు లేఔట్ గా తయారుచేసి ఈ కొత్తపల్లి గ్రామ ప్రజలకు అప్పట్లో ఇండ్ల పట్టాలి ఇవ్వడం జరిగినది ఈ లేఔట్ లో 25 బేస్ మట్టలు వేసుకోవడం జరిగింది రెండు ఇండ్లు పూర్తి చేసుకోవడం జరిగింది అప్పట్లో రోడ్డు సౌకర్యం లేక ఇల్లు కట్టుకోవడానికి ఇబ్బంది జరిగినది 10-3-2025 ఈ దినమున బోనం గంగాధర అనే వ్యక్తి ఈ లేఔట్ ను పూర్తిగా జెసిబి లతో హిటాచి మిషన్లతో ధ్వంసం చేయడం జరిగినది ఇతను పులివెందుల నివాసి నేను విలేకరులు అని నాకు ఇదంతా పట్టా వచ్చిందని అక్కడ రైతులందరినీ బెదిరిస్తూ ఆక్రమించుకుంటూ కొద్దిరోజుల తర్వాత మల్ల వేరే వ్యక్తులకు అమ్ముతూ ఇట్లా డబ్బులు సంపాదిస్తున్నాడు ఒక్కో బేస్ మట్టానికి 1,50,000 తో అప్పట్లో బేస్ మట్టం వేసుకోవడం జరిగినది గ్రామంలో పేదవాళ్ళందరూ లబోదిబోని ఏడుస్తూ అడ్డపడినా కూడా దౌర్జన్యంగా మీకిష్టం వచ్చిన వాళ్లకు చెప్పుకోపోండి అని మిషన్లతో ధ్వంసం చేయడం జరిగినది . దయవుంచి ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్ పులివెందుల పోలీసు వారు మా మనవిని ఆశీర్వదించి మమ్మల్ని ఇబ్బందిని కాపాడమని పై అధికారులను కోరారు.

## మాల మహానాడు చెన్నరాయుడుపై దాడి చేసిన వారిని శిక్షించాలి

### మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, హ్యూమన్ రైట్స్ రాష్ట్రకార్యదర్శి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్లలోని అంబేద్కర్ భవనం నందు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు భాస్కర్ మరియు హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల ప్రసాద్ రావు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల మండలంలో మాల మహానాడు గౌరవ అధ్యక్షులు ముత్యాల చెన్న రాయుడు అనే దళితుడి పై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి గాయపరిచారన్నారు దాడి చేసిన వారిని పోలీసు అధికారులు వారిని గుర్తించి అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో దళితుల పై దాడి చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దళితులు అంటే చిన్నచూపు చూస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ డివిజన్ అధ్యక్షులు సుబ్బరాయుడు, బి కోడూరు అధ్యక్షుడు విజయరావు, టిడిపి ఎస్సీ సెల్ పార్లమెంటు ఉపాధ్యక్షులు బండి ఓబులేసు, రామసుబ్బయ్య, షేక్ అబ్దుల్ ఖాదర్, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్, వికలాంగుల అధ్యక్షుడు చిన్న తదితరులు పాల్గొన్నారు.

## చిన్న చెప్పలి గ్రామంలో పొలం పిలుస్తోంది, రైతులు విశిష్ట సంఖ్యకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి ఎం. సరస్వతి

**కమలాపురం మేజర్‌న్యూస్:** ఈ పంట నమోదు జాబితాను సామాజిక తనిఖీ కొరకు ప్రతి రైతు సేవ కేంద్రంలోనూ మార్చి 8వ తేదీ నుండి 18వ తేదీ వరకు ప్రదర్శించడం జరుగుతుంది. ఈనెల 18వ తేదీ వరకు ఈ పంట నమోదు జాబితాలో రికార్డుల సవరణ కొరకు ఫిర్యాదు చేసి కొనవచ్చుని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి మాట్లాడుతూ సొంత భూమి కలిగిన ప్రతి రైతు తప్పకుండా విశిష్ట సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేసి వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాల గురించి అవగాహన కల్పించారు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, సున్నా వడ్డీ పంట రుణాలు గురించి వ్యవసాయ పరికరాల గురించి పంట ఇన్సూరెన్స్ వంటి పథకాలు రైతులకు వర్తించాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వ మద్దతు ధరకే కంది మినుము శనగ ఉత్పత్తులను అమ్ముకోవడానికి ప్రతి రైతు ముందుగా సీఎం యాప్ లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వ కొనుగోలు ధరలు మినుము క్వింటాలు ధర 7,400 రూపాయలు, శనగ రూ. 5650 /-




మరియు కందులు 7550 క్వింటాలు మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి దస్తగిరి, గ్రామ సహాయ వ్యవసాయకురాలు సుప్రియ, మరియు రైతులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ సభకు తరలి రండి

### గోడ పత్రాలను ఆవిష్కరించిన జిల్లా జనసేన నాయకులు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** చలో పిఠాపురం పిలుపుతో ఈనెల 14న కాకినాడ జిల్లా పిఠాపురం చిత్రాలలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ ప్రతి జనసేన సైనికుడు కదిలి సభను విజయవంతం చేయాలని జనసేన నాయకులు పిలుపునిచ్చారు జిల్లా పార్లమెంటు బాధ్యతలు రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర సూచనల మేరకు జనసేన నాయకులు లక్ష్మీ భరత్ అధ్యక్షతన గోశెట్టి శీలంగారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం నాడు బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కోడలు నందు చలో పిఠాపురం గోడపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14న కాకినాడ జిల్లా చిత్రాలలో జరుగు జనసేన ఆవిర్భావ దినోత్సవ సభకు ప్రతి జన సైనికుడు, జనసేన వీర మహిళలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారిమఠం నుండి ప్రతి జన సైనికుడు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని వారు కోరారు జనసేన పార్టీ నూరు శాతం స్ట్రైక్ రేటుతో జరుగుతున్న ఈ ఉత్సవంలో అందరూ పాల్గొని కార్యక్రమం దిగ్విజయం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు మురళి జనసేన వార్డు మెంబర్ రాజేష్ నాయకులు అంబిశెట్టి వెంకటసుబ్బయ్య పసుపులేటి వెంకటసుబ్బయ్య కేశాలు గారిసురేష్ తుపాకుల భద్ర, తిప్పన సురేష్, కొక్కు రవి పాండు , రమేష్,రామగోవిందు, రామకృష్ణ ,మౌళి రవి జనసేన అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## దుగ్గనపల్లి రైతు చిపాటి మోషకు 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలి: సిపిఐ

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** ఆత్మహత్య చేసుకున్న రైతు మోషేకు నష్టపరిహారం చెల్లించకపోతే ప్రజా అభిప్రాయ సేకరణ అడ్డుకుంటాం అని సిపిఐ ఏరియా కార్యదర్శులు మూలే వెంకటసుబ్బారెడ్డి ప్రసాద్ లు దాల్మియా యాజమాన్యం ను డిమాండ్ చేశారు.గత వారం రోజుల క్రితం దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల వస్తున్నటువంటి దుమ్ము వల్ల మిరపపంట పూర్తిగా చెడిపోయి పొలంలోని ఆత్మహత్య చేసుకున్న దుగ్గనపల్లి రైతు చీపాటి మోషకు 25లక్షలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ ఏరియా కార్యదర్శి మూలే వెంకటసుబ్బారెడ్డి, ప్రసాదులు దాల్మియా యాజమాన్యం పై డిమాండ్ చేశారు.స్థానిక జమ్మలమడుగు పట్టణంలోని వివేకానంద కళాశాల యందు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దాల్మియా పరిశ్రమ వల్ల నవాబుపేట దుగ్గనపల్లె చుట్టుపక్కల గ్రామాలలోని రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందని తెలిపారు. అయితే దాల్మియా పరిశ్రమ నుంచి వెలువడే దుమ్ము దూళి అంతా కూడా గ్రామాలలోని పంట పొలాలలో పడిపంట నష్టం జరుగుతోందని చేతికొచ్చిన పంట గిట్టుబాటు ధర లేకపోవడంతో,దుమ్ము ధూళి పడిన పంటను ఎవరు కొనుగోలు చేయకపోవడంతో రైతు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతాంగం ఇబ్బందులు పడుతూ ఉంటే పరిశ్రమ విస్తరణ కోసం ప్రభుత్వ అనుమతులు ఇవ్వడం సరైన పద్ధతి కాదని, అందులో భాగంగా అక్కడి రైతాంగాన్ని ప్రజలను విచారణ జరిపి చర్యలు తీసుకోవాలే తప్ప




ఏకపక్షంగా ప్రజాభిప్రాయ సేకరణ జరపడం సరైన పద్ధతి కాదని, రైతుల ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా వారికి మరొక చోట భూముల,ఇండ్లు నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత దాల్మియా యాజమాన్యంపై ఉందని గుర్తుచేశారు.ప్రభుత్వం కూడా ఆ రకమైన చర్యలు తీసుకునే విధంగా పరిశ్రమ యాజమాన్యంపై ఒత్తిడి తేవాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఈనెల 27వ తారీఖున జరిగే ప్రజాభిప్రాయ సేకరణను దుగ్గనపల్లె నవాపేట రైతాంగం తో పాటు ప్రజలను కలుపుకొని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వెంకటరమణ, మధునారాయణ, శ్రీనివాసులు, రంగనాయకులు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదు తుది జాబితా విడుదల

## ఏవో వెంకటకృష్ణారెడ్డి



ముద్దనూరు, మేజర్‌న్యూస్: పంట నమోదు అయిన తుది జాబితాను రైతుల సమక్షంలో ప్రదర్శన చేసినట్లు ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలంలోని కొర్రపాడు గ్రామ సచివాలయంలో రభి పంట నమోదు చివరి ముసాయిదా జాబితాను గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొన్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు గ్రామ సభలో పాల్గొని తమ పంట నమోదు వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని చూసుకోవాలి అన్నారు. ఏవైనా తప్పు ఒప్పులు ఉంటే సవరించుకోవాలి అన్నారు. పంట నమోదు అయిన జాబితాను రైతుల సమక్షంలో ప్రదర్శన చేసినట్లు తెలిపారు. కొర్రపాడు రైతు సేవా కేంద్రం పరిధిలో మొత్తము106 మంది రైతులకు 281.6 ఎకరాల్లో పంట నమోదు చేసి ఈ కేవైసి పొందినట్లు తెలిపారు. గ్రామ సభలో ఆర్.యస్. కె.సిబ్బంది పంట నమోదు అయిన రైతుల జాబితాను చదివి వినిపించారని.ఏవైనా అభ్యంతరాలు ఉంటే నిరభ్యంతరంగా తెలియ చేయాలని రైతులను కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నట్లు తెలిపారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కూటమి లక్ష్యం

## చెర్లోపల్లి పంప్ హౌస్ నుండి నీటిని విడుదల చేసినతుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ :** ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విధంగా కూటమి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం చెర్లోపల్లె పంప్ హౌస్ నుండి స్విచ్ ఆన్ చేసి జలవనరుల శాఖ అధికారులు పీబీసీ ఈ ఈ రాజశేఖర్ తోలి కలిసి గ్రావిటీ ద్వారా కాలువుల కు నీటిని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ సభ్యుడు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డిలి ఈ కార్యక్రమంలో సాగునీటి సంగం డిస్ట్రిబ్యూటర్ సభ్యుడు సూర్యనారాయణ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థినిని విచారణ చేసిన జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ నిత్యానంద రాజు



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో సోమవారం సాయంత్రం 10వ తరగతి చదువుతున్న భార్గవి అనే విద్యార్థిని కస్తూర్బా స్కూల్ మిద్దె పైనుంచి దూకి గాయపడింది తెలిసిన వెంటనే 108 ద్వారా పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తర్వాత తిరుపతి రుయాహాస్పిటల్ కు తీసుకువెళ్లి చికిత్స చేస్తున్నారు వివరాల్లోకి వెళితే 10వ తరగతి చదువుతున్న భార్గవి తన స్నేహితులతో బయటికి పోయి వచ్చిందని ఒక టీచర్ మందలించిందని ఆవేశానికి గురై దూకిందని తెలుస్తుంది దాని నిమిత్తమై మంగళవారం జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ నిత్యానంద రాజు కస్తూర్బా స్కూల్లో విద్యార్థులను ఉపాధ్యాయులులను విచారణ చేసి నివేదికను జిల్లా పాలనాధికారి పంపుతానని దాని ప్రకారం ఎవరు బాధ్యులు అయితే వారికి శిక్ష తప్పదని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ వీరేంద్ర భాస్కర్ జిసిడిఓ శైలజ ఎంఈఓ మస్తాన్ ఇన్చార్జి ఎస్ ఓ ప్రీతి విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హోమ్ గార్డుల సేవలు స్ఫూర్తిదాయకం

## పోలీస్ శాఖలో వారి పాత్ర కీలకం – మొబిలైజేషన్ పెరేడ్ లో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్





**కడప ప్రతినిధి-మేజర్‌న్యూస్ :** పోలీసులతో పాటు సమానంగా విధులు నిర్వర్తిస్తూ అందరి మన్ననలు చూరగొంటున్న హోమ్ గార్డుల సేవలు అభినందనీయం, స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ కొనియాడారు. జిల్లాలోని హోమ్ గార్డ్స్ సిబ్బందికి వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు రెండు వారాలపాటు నిర్వహించిన మొబిలైజేషన్ కార్యక్రమం ముగింపు సందర్భంగా మంగళవారం డీ మొబిలైజేషన్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్.పి గారు ముందుగా హోమ్ గార్డ్స్ పెరేడ్(కవాతు) ను పరిశీలించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పెరేడ్ ను ప్రతిభావంతంగా, క్రమశిక్షణతో చూడ చక్కగా చేశారని జిల్లా ఎస్పీ హోమ్ గార్డులను అభినందించారు. రిపబ్లిక్ డే రోజు చేసిన పెరేడ్ కన్నా బాగా చేశారన్నారు. పెరేడ్ కమాండర్ ను, కంటింజెంట్ కమాండర్‌లను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శిక్షణా కాలం అనేది కీలకమని, విద్య నేర్చుకున్న అనంతరం సమాజానికి ఉపయోగపడకపోతే ఆ విద్యకు విలువ ఉండదని, అలాగే గత పదిహేను రోజుల్లో మీరు నేర్చుకున్న అంశాలను దైనందిన విధుల్లో ప్రతిబింబించేలా చూడాలన్నారు. దేశ అంతర్గత భద్రతను పరిరక్షించడంలో హోమ్ గార్డ్స్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. హోమ్ గార్డ్స్ ప్రజలకు, పోలీస్ శాఖకు మధ్య వారధిలా విధులు నిర్వహిస్తున్నారన్నారు. విధుల్లో అంకితభావంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. పోలీస్ శాఖతో పాటు అగ్నిమాపక, ఆర్.టి.ఓ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ , జైళ్ల శాఖ తదితర వాటిలో కీలక విధులు నిర్వర్తిస్తూ ఆయా శాఖలకు వెన్నెముకగా నిలిచారని ఎస్.పి గారు పేర్కొన్నారు. పోలీస్ శాఖలో హోమ్ గార్డ్సులలో కొందరు సాంకేతిక పరిజ్ఞానం కలిగినవారు, కంప్యూటర్ ఆపరేటర్లుగా, డ్రోన్ ఆపరేటర్లుగా, కొందరు క్రైమ్ డిటెక్షన్ లో నైపుణ్యత కలిగి ఉండటం వృత్తిపరంగా ఎప్పటికప్పుడు పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. రెండు వారాల మొబిలైజేషన్‌లో పొందిన జ్ఞానాన్ని దైనందిన విధుల్లో సమర్ధవంతంగా వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. కలిసి పనిచేద్దాం..కలిసి పోలీస్ వ్యవస్థ మరింత మెరుగ్గా ప్రజలకు సేవలందించేలా కృషి చేద్దామని జిల్లా ఎస్.పి గారు పిలుపునిచ్చారు. హోమ్ గార్డుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని జిల్లా ఎస్.పి గారు భరోసా ఇచ్చారు. బ్యాండ్ పార్టీ ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ పి.బాబును, బృందాన్ని పెరేడ్ సందర్భంగా జిల్లా ఎస్.పి గారు ప్రత్యేకంగా అభినందించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచిన హోమ్ గార్డులకు జిల్లా ఎస్.పి గారు బహుమతులు అందచేశారు. మొబి లైజేషన్ లో వృత్తిపరమైన శిక్షణ నిచ్చిన ఏ.ఆర్ సిబ్బందిని జిల్లా ఎస్.పి గారు అభినందించి బహుమతులు అందచేశారు. ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య మాట్లాడుతూ రాయలసీమ లోనే మొట్టమొదటిసారిగా హోమ్ గార్డ్స్ సిబ్బందికి మొబి లైజేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. పెరేడ్ కు విచ్చేసిన హోం గార్డ్స్ సిబ్బందికి జిల్లా ఎస్పీ తన చేతుల మీదుగా అల్పాహారాన్ని వడ్డించారు. ఏ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాస రావు, ఆర్.ఐ లు శ్రీశైలరెడ్డి, ఆనంద్, టైటస్, వీరేష్, శివరాముడు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, హోమ్ గార్డుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# పేరుకే పురాతన ఆలయాలు

## ధూప దీప నైవేద్యం ఎక్కడ – పర్యవేక్షణ లేని దేవాదాయ శాఖ



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** ఎంతో విశిష్టత కలిగిన పురాతన ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకోవడం లేదు రాజుల కాలంలో నిర్మించిన ఆలయాలు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయి కొన్ని ఆలయాల్లో ధూప దీప నైవేద్యానికి నోచుకోవడం లేదు అప్పుడప్పుడు గ్రామస్తులు భక్తితో కొంతమంది దీపం వెలిగించి పూజలు చేస్తున్నారు తప్ప వాటి ఆలనా పాలన కనుమరుగవుతోంది ఆలయాల విశిష్టత చరిత్ర ఉన్నప్పటికీ దేవాదాయ శాఖ పర్యవేక్షణ నామమాత్రంగా ఉందని ప్రజలు భక్తుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి గ్రేడ్-1 ఆలయాలకు వందలఎకరాల్లో భూములు ఉన్నప్పటికీ దేవాదాయ శాఖ నియమించిన కార్య నిర్వహణ అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగా ఉందని ఆరోపణలు ఉన్నాయి బాధ్యతలను వదిలేసి అక్కడ పనిచేసే దేవస్థానం సిబ్బంది అంతా తామే అంటూ చూసుకోవాల్సి వస్తోంది కొన్ని ఆలయాల్లో భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో హుండీ ద్వారా కానుకలు అందిస్తారు దేవస్థానానికి గతంలో వచ్చిన హుండీ ఆదాయం కూడా రావడం లేదంటే అధికారుల పర్యవేక్షణ ఎలా ఉందో ఇట్లే తెలుసుకోవచ్చు ఆ దేవాలయాల విశిష్టతకు సంబంధించిన రోజులలో భక్తులు అధిక సంఖ్యలో వస్తారు అలాంటి రోజుల్లో కూడా ఆలయాలకు నియమించిన అధికారులు రావడంలేదని తెలుస్తోంది ఎప్పుడో ఒకసారి చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారనే విమర్శలు ఉన్నాయి. గ్రామాల్లో ఇప్పటికీ ఎలాంటి భూములు ఆస్తులు లేని పురాతన దేవాలయాలు ఉన్నాయి. వాటి దేవదాయ శాఖ పట్టించుకుని ధూపదీప నైవేద్యం కింద అలాంటి ఆలయాలను చేర్చాలని ప్రజలు కోరుతున్నారు కొన్ని వందల సంవత్సరాల క్రితం నిర్మించిన శీచక్ర శివాలయం రాజుపాళెం మండలం సోమపురం గ్రామంలో ఉంది ఈ ఆలయం గర్భగుడిలో శ్రీ చక్రంతో నిర్మించారు ఇక్కడ కొలువై ఉన్న శ్రీ సోమేశ్వర స్వామి శివలింగ రూపంలో దర్శనం ఇస్తాడు శివలింగానికి అభిషేకించిన జలాలు నేరుగా ఆలయంపక్కనే ఉన్న గాయత్రీ దేవి విగ్రహం వద్ద పడతాయి అలాంటి విశిష్టత కలిగిన శివాలయం కూడా ధూప దీప నైవేద్యానికి నోచుకోవడం లేదు. ఈ ఆలయానికి ఎలాంటి భూములు ఆస్తులు లేవు ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు విశిష్ట కలిగిన పురాతన ఆలయాలపై దృష్టి సారించి ధూప దీప నైవేద్యం కింద చేర్చి వాటి మనుగడకు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# కనుల విందుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

## రెండవ రోజు ప్రత్యేక పూజలో – ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం 21వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ వ్యవస్థాపకులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, మంగళవారం పూజలో భాగంగానే భగవన్నృసింహ మూలమన్త, నృసింహ గాయత్రి, నృసింహానుష్ఠుప్, మన్త్రజపము, భగవత్పుణ్యాహం, అగ్ని ప్రతిష్ఠ, ప్రధాన కలశస్థాపన, చక్రాబ్జమండలారాదానము, వాసుదేవ ద్వారశాక్షర అయుత హోమము, నృసింహ మూలమన్త గాయత్రీ, అనుష్టుప్ మన్త్రహోమము, పంచసూక్త హోమము, పూర్ణాహుతి తదితర పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళలచె కోలాట పోటీలు నిర్వహించారు, సాయంత్రం 5.30 గంటల నుండి సామూహిక విష్ణు సహస్రనామ పారాయణము, చతుఃస్థానార్చన, అష్టోత్తర శతవార పురుష సూక్త హోమములు నిర్వహించారు, జిల్లా నలుమూలల నుంచి భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు..

## విద్యార్థిని భార్గవి ఆత్మహత్యాయత్నానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి : ఏబీవీపీ



కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలం పెండ్లిమర్రిలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని భార్గవి సోమవారం సాయంత్రం ఏడు గంటల సమయంలో పాఠశాల భవనం పైనుంచి దూకి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. విషయం తెలుసుకున్న ఏబీవీపీ నాయకులు ఈరోజు పాఠశాల దగ్గరికి వెళ్లి విద్యార్థులతో, స్టాఫ్‌తో విచారించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు అభిలాష్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని భార్గవి ఆత్మహత్యా యత్నం చేసుకోవడం బాధాకరమైన విషయం అన్నారు. తిరుపతి రుయా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థిని భార్గవి దగ్గరికి ఏబీవీపీ నాయకులు వెళ్లి తన ఆరోగ్య పరిస్థితుల గురించి డాక్టర్లతో మాట్లాడి విద్యార్థిని భార్గవికి ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. పాఠశాల స్టాఫ్ లోపం వల్లే ఇలా జరిగిందని అభిలాష్ అభిప్రాయపడ్డారు. పాఠశాల దగ్గరికి విచ్చేసినటువంటి ఏపీసి సమగ్ర శిక్ష జిల్లా అధికారి నిత్యానంద రాజు తో మాట్లాడి దీని గురించి విచారణ చేపట్టి దీనికి కారణమైనటువంటి ప్రతి ఒకరిపై తగిన చర్యలు తీసుకోవాలని నిత్యానంద రాజు గారికి చెప్పడం జరిగిందన్నారు. లేనిపక్షంలో విద్యార్థి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్ర, రమణ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి క్షేత్రంలో భవనాలను కూల్చడం దుర్మార్గమైన చర్యలు

## మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ అవధూత కాశినాయన ఆశ్రమం జ్యోతి క్షేత్రంలో భక్తులు నిర్మించిన భవనాలను కూల్చడం దారుణమని మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. కాశినాయన స్వామి చాలా మహిమగల యోగి అని ఆయన ఉన్నప్పుడు పాత బడిన అనేక దేవాలయాలను పునరుద్ధరించడం, ఆశ్రమాలు కట్టించడం ఆయన యోగ సమాధిలో పోయిన తర్వాత రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వందలాది మంది కాసినాయన భక్తులు ఆశ్రమాలు నిర్మించి నిత్య అన్నదాన కార్యక్రమాలను జరుపుతున్నారు. ప్రతిరోజు జ్యోతి క్షేత్రంలో వందలాదిమందికి అన్నదానం కల్పిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి కాక తెలంగాణ కర్ణాటక తమిళనాడు నుండి వేలాదిగా భక్తులు వస్తూ ఉన్నారని పేర్కొన్నారు. 1995 వ కాశినాయన సంవత్సరంలో జ్యోతి క్షేత్రంలో యోగ సమాధిలో కూర్చున్నారని ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో ఆరాధన ఉత్సవంలో లక్షలాదిమంది ప్రజలు పాల్గొనడం జరుగుతుందని అన్నారు. అలాగే గతంలో మంత్రిగా పనిచేసిన బిజి వేముల వీరారెడ్డి రోడ్డు మరియు కరెంటు సౌకర్యం తీసుకువచ్చి అభివృద్ధికి పాటుపడా రని అలాగే గోవింద్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎంపీ మరియు ఎండోమెంట్ నిధులతో అభివృద్ధి చేశారన్నారు. ప్రస్తుతం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ కాశీనాయన ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ప్రస్తుత సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. పురాతన కాలం



నుండి ఆలయాలు అడవుల్లో, రిజర్ ఫారెస్ట్ లో ఉన్నాయని ప్రస్తుతం నేషనల్ హైవే రోడ్డుకు కొరకు రిజర్వ్ ఫారెస్ట్ లో రోడ్డు వేయడం జరుగుతున్నది కావున లక్షలాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉండకూడదని ఆయన అన్నారు. ఫారెస్ట్ అధికారులపై అధికారుల ఒత్తిడితో తీసుకు వస్తున్నారని వారికి పై అధికారుల నుండి మళ్లీ ఆదేశాలు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉందని ఆయన తెలిపారు.

## యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామంలో వైకాపా నాయకుల ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద యువత పోరు క్యాలెండర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి ఇతర వైకాపా నాయకులు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ చరిత్రలో తొలి గడప కడపకు విశిష్టస్థానం కడప జిల్లాకే దక్కింది. అందులో పులివెందుల తాలూకా, సింహాద్రిపురం మండలం, బలపనూరు గ్రామం నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులను రాష్ట్రానికి పంపించినటువంటి ఒకే ఒక్క మండలం సింహాద్రిపురం మండలం అదే మండలంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు యువత పోరు క్యాలెండర్ ఆవిష్కరణలో వైసిపి నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల వైకాపా నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యువత పోరును విజయవంతం చేద్దాం

### వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** కడపలో 12న జరిగే యువత పోరుతో ప్రభుత్వాన్ని ఫీజు రీఇంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ జరిగే యువత పోరు కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు వి.రామ్ లక్ష్మణ్ రెడ్డి అన్నారు . ఈ సందర్భంగా పులివెందుల వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులు, యువతను నిలువునా మో సగించిన కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైయస్ జగన్ గారు యువత పోరు కార్యక్రమానికి పిలుపునిచ్చారు అని ఫీజు రీఇంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవే టీకరణపై ప్రభుత్వం దిగివచ్చేవరకూ పోరాడుతామన్నారు కడపలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆయా వర్గాల ప్రజలు సంయుక్తంగా ర్యాలీగా జిల్లా కలెక్టర్‌కు మెమోరాండంను సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థుల తల్లితండ్రులు భాగస్వామ్యం కావాలన్నారు నిరసన కార్యక్రమం వల్ల ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగి సమస్యలు పరిష్కారమవుతాయని కావున వైఎస్సార్ సీపీ పార్టీ అనుబంధ విభాగాలు నాయకులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ పులివెందుల మండల అధ్యక్షుడు ఎస్.రాజేష్, నంద, వాలంటరీల విభాగం అధ్యక్షుడు మిత్ర ఆనంద్, వికలాంగుల అధ్యక్షుడు భాస్కర్, డాక్టర్ పప్పన్న రాయల్, తొండూరు, మండల యూత్ నాయకులు అది కేశవరెడ్డి, అప్ప స్వామి, ఖాదర్, అబ్దుల్, సలీం, కార్తీక్, మహమ్మద్ ,బద్రి చరణ్, ఇంతియాజ్, సుభాన్ తదితరులు యువ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్‌గా పత్తి వెంకట కృష్ణారెడ్డి ఎన్నిక



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేటలో నిర్మించిన హరిహర సుత ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవస్థాన నూతన కమిటీని 19 మంది సభ్యులతో సోమవారం రాత్రి ఎన్నుకున్నారు. ఈ 19 మంది కమిటీలో కమిటీ అధ్యక్షునిగా పత్తి వెంకట కృష్ణారెడ్డిని తిరిగి ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఉండేల వీర రాఘవరెడ్డిని, అంబోరు సుబ్బారావులను, ప్రధాన కార్యదర్శిగా మోక్ష గుండం ఆచారిని కోశాధికారిగా చైతన్య విద్యాసంస్థ అధినేత మునగాని శ్రీనివాసులును ఉపకోశాధికారిగా బీచర్ల తులసిఈశ్వర రెడ్డి లను ఆర్గనైజింగ్ సెక్రటరీగా సుంకు సత్యనారాయణలను ఎన్నుకున్నారు. తదనంతరం అధ్యక్షుడుతో సహా 19 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు పత్తి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణం గావించినప్పటి నుంచి ఈనాటి వరకు కమిటీ సభ్యులు అందరూ చాలా కష్టపడి దేవస్థానం అభివృద్ధికి సహకరించారని అందుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని, అదేవిధంగా ఇకముందు కూడా కమిటీ సభ్యుల యొక్క సహాయ సహకారాలతో దేవస్థానం యొక్క అభివృద్ధికి మరింత దోహదపడి స్వామివారి కృపకి పాత్రులను అగుదామని తెలిపారు. దేవస్థాన అభివృద్ధి అనేది ఏ ఒక్కరి వలన సాధ్యం కాదు అని మీ అందరి యొక్క సహాయ సహకారాలతో దేవస్థానం యొక్క అభివృద్ధికి పాటు పడదామని పిలుపునిచ్చారు. స్వామివారికి పూజాదికాలు ఆలయ నిర్వహణ ముఖ్యంగా కార్తీక మాసంలో అయ్యప్ప మాలా ధారులకు భక్తులకు భిక్ష ఏర్పాటు దగ్గర నుండి పూజాదికాలు మరియు గ్రామోత్సవము లాంటి ప్రతి విషయంలోనూ ఇప్పటివరకు చాలా చక్కగా సహ కారం అందించారు. మున్ముందు కూడా ఇలాంటి సహకారమే అందించి ఆలయ అభివృద్ధికి అందరమూ కృషి చేద్దామని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి తెదేపా నాయకులు ఇరగం రెడ్డి ప్రతాపరెడ్డి, నంద్యాల సుబ్బయ్య, పాటిమీద పల్లె శ్రీనివాసులు, తాత షోరూం అధినేత తాతానర్సింహులు, ఖాజీపేట మాజీ సర్పంచ్ మాకం రామకృష్ణయ్య, మీసేవ సుబ్రహ్మణ్యం మరియు భక్తాదులు పాల్గొన్నారు.

# కొర్రపాడులో పొలం పిలుస్తోంది

ముద్దనూరు మేజర్ న్యూస్: వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేసే ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, అలాగే సున్నా వడ్డీ పంట రుణాల పైన, వ్యవసాయ పరికరాల పైన రైతులకు అవగాహనను కల్పించడం జరిగిందని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలంలోని కొర్రపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి సంబంధించి రైతులతో గ్రామ సభ నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి వివరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సొంత పొలం కలిగిన ప్రతి రైతు తప్పకుండా రైతు విశిష్ట సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి తెలిపామన్నారు. పోలము పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాల గురించి అవగాహనను కల్పించడం జరిగిందన్నారు. పియం కిసాన్, అన్నదాత సుఖీ భవ, సున్నా వడ్డీ పంట ఋణాల గురించి, వ్యవసాయ పరికరాల గురించి, పంట ఇన్సూరెన్సు పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ మద్దతు ధరకే కంది, మినుము, శనగ ఉత్పత్తులను అమ్ముకోవడానికి ప్రతి రైతు ముందుగా సీఎం యాప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, కందులు క్వింటాల్ 7550/, మినుము



క్వింటాల్ 7400, శనగ క్వింటాల్ 5650-చొప్పున ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు అమ్ముకోవాల తెలియజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకు లు, గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారని వ్యవసాయ అధికారి వివరించారు.

## ఎస్పీజీ పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయమును సందర్శించిన స్ఎంఓ



కలసపాడు మేజర్‌న్యూస్: కలసపాడు మండల కేంద్రమైన కలసపాడులో సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పీజీ పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు దేవాలయమును ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఆఫీసర్, స్టేట్ సమగ్ర శిక్ష శ్రీమతి కల్పన సందర్శించారు. దేవాలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. గురువులు ప్రార్థనలు చేశారు. అనంతరం సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీనరీ చైర్మన్ రెవ.ఆనంద్ కుమార్, రెవ.ఆశిష్ గాబ్రియేల్ మరియు ఉపాధ్యాయులు కారు.జె.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



# యువత పోరు పోస్టర్‌ను విడుదల చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు పోరుమామిళ్ల పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఈనెల 12వ తేదీన జరగబోవు యువతపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి, మండల కన్వీనర్ సీఎం భాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం గ్రామ పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి సోమవారం పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ విభాగాల నాయకులు రాళ్ళపల్లి నరసింహులు, రాజీవ్ భాషా, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మనీ, యువ నాయకులు చిత్త గిరి ప్రణీత్ రెడ్డి, వార్డ్ నెంబర్ సురేష్, బాలుడు, హరి, సుధాకర్, రాజారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ వ్యతిరేక సదస్సును జయప్రదం చేయండి

## సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు చిన్న



బద్వేల్ మేజర్ న్యూస్ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో. 14వ తేదీన కడపలో నిరుద్యోగ వ్యతిరేక సదరు సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారంస్థానిక సుందరయ్య భవనంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రగతి అడ్డుకుంటున్న నిరుద్యోగంపై పోరాడుదామని కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ప్రభుత్వ ఆధీనంలోనే ఏర్పాటు చేయాలని మార్చి 14న కడపలో నిర్వహించే నిరుద్యోగ వ్యతిరేక సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం రోజు రోజుకీ తారాస్థాయికి చేరిందని, గ్రామీణ ప్రాంతాలలో కాయ కష్టం చేసే యువతి, యువకులు పనులు లేక ఇతర దేశాలకు ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారని, చదువుకున్న యువతీ, యువకులు ఉద్యోగ- ఉపాధి అవకాశాలు లేక నిరాశ విస్పృహలకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని

# యోగి వేమన విశ్వవిద్యాలయంలో రక్తదాన శిబిరం

## రిజిస్ట్రార్ ఆచార్య పద్మతో పాటు 75మంది విద్యార్థుల రక్తదానం

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ వేమన విశ్వవిద్యాలయంలో రక్తదాన శిబిరానికి విస్తృత స్పందన లభించింది. యోగివేమన విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవం, కళాశాల ఉత్సవం లో భాగంగా మంగళవారం జాతీయ సేవా పథకం-9, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (రిమ్స్ -కడప), ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం వైవియు ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. విశ్వవిద్యాలయ ప్రధాన ఆచార్యులు ఎస్. రఘునాథ రెడ్డి, కులసచివులు ఆచార్య పి పద్మ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన యువత ప్రతి ఆరు మాసాలకు ఒకసారి రక్తదానం చేయవచ్చున్నారు. తద్వారా మరొకరికి ప్రాణదానం చేసినట్లన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు. కులసచివులు ఆచార్య పద్మ రక్తదానం చేసి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. 75 యూనిట్ల రక్తం వాలంటీర్స్ స్వచ్ఛందంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రాజేంద్ర, విశ్వవిద్యా లయం జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డా. ఎన్.వెంకట్రామిరెడ్డి, జాతీయ సేవా పథకం-9 ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె. శ్రీనివాసరావు, విశ్వవిద్యాలయ డాక్టర్ నరేష్ కుమార్ రెడ్డి, వైద్య సహాయకులు రెడ్డి భాషా, వాలంటీర్స్ పాల్గొన్నారు.



# యువత పోరును జయప్రదం చేయండి

## 'యువత పోరు' పోస్టర్ ఆవిష్కరణ చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు



వేంపల్లె మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న యువత పోరు కార్యక్రమాలు జయప్రదం చేయాలని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్ భాష, రవిశంకర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వారు పార్టీ నాయకులతో కలిసి యువత పోరుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఆయన గాలికి వదిలేసారని విమర్శించారు. నిరుద్యోగ భృతి రూ 3వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు ఈ పథకాన్ని అమలు అలాగే ప్రతి లబ్ధిదారునికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పి ఏదో అరకొరగా ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. చాలామంది లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ కాలేదన్నారు. ఉద్యోగులకు సంబంధించి వేతనాలు సక్రమంగా అందడం లేదని, వారికి రావాల్సిన బకాయిలు కూడా చెల్లించే పరిస్థితి లేదన్నారు. ఐ.ఆర్, డి.ఎ, బకాయిల సంబం ధించి ఊసే లేదన్నారు. నాడు - నేడు మనబడి పథకాన్ని ఎత్తేసారని, ఫీజు రియంబర్స్మెంట్ అమలు నోచుకోలేదని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేశారని, రైతుల సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించు కోలేదన్నారు. కావున యువత పోరులో విద్యార్థులు నిరుద్యోగులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కటిక చంద్రశేఖర్, కార్మిక విభాగం అధ్యక్షులు బాలాజీ, వైఎస్ఆర్సిపి నాయకులు ఎం హెచ్ హబివుల్లా, మునేష్, సురేంద్ర, బికారి, సునీల్ కుమార్, కమతం రాజా, పోలేపల్లి గణేష్ పాల్గొన్నారు.

# కడపలో గంజాయి అలర్ట్ ప్రకటించాలి

## మద్దిలేటిపై దాడి చేసిన అల్లరి మూకలను అరెస్టు చేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ కడప నగరంలో గంజాయి విక్రయ వినియోగంపై అలర్ట్ ప్రకటించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర సహాయ కార్యదర్శి జి మద్దిలేటి పై దాడి చేసిన అల్లరిమూకలను



అరెస్ట్ చేయకపోతే ఆందోళన చేస్తామని మంగళవారం స్థానిక రిమ్స్ లో చికిత్స పొందుతున్న మద్దిలేటిని పరామర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరంలో గంజాయి విక్రయ వినియోగాలు ఇదేచ్ఛగా సాగుతున్నాయని దీనిపై అసెంబ్లీలో కూడా కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ప్రస్తావన చేసినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. గంజాయి మత్తులో అల్లరి మూకలు ఒంటరిగా ఉన్న మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడడం వంటి ఘటనల నేపథ్యంలోనైనా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఇటీవల కాలంలో నగరంలోని ప్రధాన రోడ్లలో, పట్టణ శివారులలో టీ కేఫ్ సెంటర్లు అల్లరి బోకులకు అడ్డాలుగా మారి పోయాయి అన్నారు. గంజాయి విక్రయ దారులపై ఉక్కు బాధ మోపాల్సిన అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో జోగుతోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మొరపెట్టుకున్న పట్టించుకోని అధికారులు సామాన్య ప్రజల విజ్ఞప్తులు పట్టించుకుంటరా ప్రశ్నించారు. సోమవారం స్థానిక సాక్షి కార్యాలయం సమీపంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి జి మద్దిలేటి తమ్ముడు మల్లికార్జున తో కొంతమంది అల్లరి మూకలు గొడవ పడుతున్నారని పోయిన మద్దిలేటిపై గంజాయి తాగిన మత్తులో అల్లరి బోకులు దాడి చేసి గాయపరిచారు అన్నారు. ఇది జరిగి 24 గంటలు అవుతున్న ఇంతవరకు నింజలను అరెస్టు చేయకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# 100శాతం ఇంటి పన్నులు వసూల్ చేయాలి

## జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి

జమ్మలమడుగు మేజర్ న్యూస్: జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి మైలవరం మండలంలోని దొమ్మర నంద్యాల వేపరాల మైలవరం గ్రామపంచాయతీలో పారిశుధ్యం పనితీరుపై పర్యటించడం జరిగినది. గ్రామంలో ఇండ్ల వద్దకు వెళ్లి తడి పొడి వ్యర్థాలను వేరువేరుగా పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం లో వర్మి కంపోస్ట్ తయారుచేసి రైతులు అమ్మి వాటి ద్వారా వచ్చే గ్రామపంచాయతీ అవసరాలకు ఉపయోగించుకోవాలని సూచించారు మండలం లోని అన్ని గ్రామపంచాయతీలో 100 శాతం ఇంటి పన్ను లు వసూలు చేయాలని పంచాయతీ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు గ్రామపంచాయతీలో స్వామిత్వ లో ఇంటి కొలతలను పరిశీలించడం జరిగింది. దొమ్మర నంద్యాల వేపరాల గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర రెడ్డి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ నిర్మూలనకు సహరించకుంటే చర్యలు

## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారస్తులు ప్లాస్టిక్ నిర్మూలన కు సహకరించాలని లేకుంటే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి హెచ్చరించారు. మునిసిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా మున్సిపాలిటీ పరిధి పలు ప్లాస్టిక్ విక్రయించే హెూల్ సేల్ షాప్‌లను తనఖీ చేశారు. ఈ సంద ర్భంగా తనకి లో భాగంగా షాపు యజమానులకు ప్లాస్టిక్ అమ్మకాలను నియంత్రించాలని ప్రస్తుతం ప్లాస్టిక్ నియంత్రణలో ఉన్నదని ఆయన ప్రతి షాపులో ప్లాస్టిక్ కవర్లు ఆమ్మకాలు నిర్వ హించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగాశనివారం నుండి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం వుంటుందనీ ఆ లోపు ప్లాస్టిక్ బదులు ప్రత్యామ్నాయం చేసుకోవాలని తెలపారు. అలా కాకుండా అధికారుల మాటలు చేయకుంటే తనిఖీలు ప్లాస్టిక్ కవర్లు గానీ ఇతర వస్తువులు బయటపడితే షాప్ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యామ్నాయంగా ఏమి వాడాలో దిగువ పట్టికలో తెలియజేయడం జరిగిందన్నారు.

# యువత భవితను దెబ్బతీసింది జగనే...యువ పోరుతో దొంగాట

## టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి



**కడప సిటీ మేజర్‌న్యూస్:** జగన్ ఇంటి ముందర ధర్నా చేయండి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు ఈరోజు మంగళవారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు 4,271 కోట్లు ఫీజు, వసతి దీవెన బకాయిలు పెట్టింది జగన్ ప్రభుత్వమే అని శ్రీని వాస రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. 6లక్షల మందికి చంద్ర బాబు ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వగా...దాన్ని జగన్ ప్రభుత్వం రద్దు చేసి యువతకు ద్రోహం చేసిందియస్ సి ఆర్ బీ నివేదిక ప్రకారం జగన్ పాలనలో 2,100మంది నిరుద్యోగులు ఆత్మహత్య పాలయ్యారు. ఏపీలో జగన్ హయాంలో పెట్టిన ఫీజు బకాయిలు రూ.4,271 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.2,832 కోట్లు వసతి దీవెన బకా యిలు రూ.989 కోట్లు ,పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.450 కోట్లు ప్రస్తుత విద్యా సంవత్సరానికి రూ.788 కోట్ల ఫీజులు నేరుగా కాలేజీలకు చెల్లించిన కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు చెల్లింపునకు ఆమోదం తెలిపింది. ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్‌లో జగన్ ప్రభుత్వం బకాయిలు రూ.352 కోట్లు గుడ్లు-రూ.200కోట్లు, చిక్కీలు-రూ.60 కోట్లు బకాయిలు ఆయా, నైట్ వాచ్‌మెన్ వేతన బకాయిలు రూ.65.21 కోట్లు - క్లీనింగ్ మెటీరి యల్స్ బకాయిలు రూ.22.69 కోట్లు అడిషనల్ మెనూ బకాయిలు రూ.3.90 కోట్లు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 9 నెలలో 6.5లక్షల కోట్లు పెట్టుబడులు ఆకర్షించారు. యువత భవితను దెబ్బతీసింది జగనే...యువ పోరుతో దొంగాట. యువపోరు పేరుతో మరోసారి యువతను మోసం చేసే జగన్నాటకం ఆడుతున్నారు.

# యువత పోరును జయప్రదం చేయండి

## మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ బాషా



**కడప కార్పొరేషన్ - మేజర్‌న్యూస్** కూటమి ప్రభుత్వ కూసాలు కదలాలి.. విద్యార్థులకు మేలు జరగాలి. అందుకే 12న నిర్వహిస్తున్న యువత పోరు జయప్రదం చేయాలని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ బాషా, కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల్ని చెల్లించ కుండా.. విద్యార్థులను చదువుకు దూరం చేయా లని చూస్తున్న కూటమి ప్రభుత్వం తక్షణమే కపట నాటకాలు కట్టి పెట్టాలని ఆయన హెచ్చరించారు. ఈనెల 12వ తేదీన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన యువత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ విద్యార్థి నేతలతో సమావేశం జరిగింది. కూట మి ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యం చేయడం వల్ల చదువులు ఆపాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది మంచి పరిణామం కాదని అభిప్రాయపడ్డారు.

# యాలివాహన అలంకరణలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి



**బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలోని లక్ష్మీ పాలెంలో వెలసిన శ్రీ ప్రస న్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మో త్సవాలలో భాగంగా మంగళవారం శ్రీవారు యాలివాహనంపై అలంకరించి గ్రామోత్సవ ము నిర్వహించారు. ఈనెల 9వ తేదీ నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు అందించిన కాయకల్పాలని స్వీకరించి ప్రసా దాన్ని అందించారు. దేవస్థానం చైర్మన్ చాట కొండ సత్యసంజీవ్‌కుమార్, ధర్మకర్తలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దేవస్థానం బ్రహ్మోత్సవాలను అంగరం గ వైభవంగా 19 తేదీ వరకు నిర్వహిస్తామన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శించుకున్న వైయస్సార్సీపి అధికార ప్రతినిధి శ్యామల



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానాన్ని ముందే రచించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారిని మంగళవారం వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల ఆమె భర్త దర్శించుకున్నారు. వీరికి ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో సిబ్బంది ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాద్ అందజేశారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఎనిమిదో వతరం మనవడు శ్రీ వెంకటాద్రి స్వామి శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని దర్శించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం వారిని సన్మానించి నూతన సంవత్సర క్యాలెండర్ ను తీర్థ ప్రసాదలను అందజేశారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కాలజ్ఞానం విశేషాలను తెలియజేశారు. బద్వేల్ జెడ్పిటిసి పోలిరెడ్డి, అమగం పల్లి ప్రభాకర్ రెడ్డి, ఆమగంపల్లి సర్పంచ్ సురేష్, బ్రహ్మంగారిమఠం వైఎస్ఆర్సిపి నాయకులు బద్దెల శ్యాంసుందర్ రెడ్డి, యల్లటూరు శివారెడ్డి,

# విద్యార్థులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

## పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం విద్యార్థులను, యువతను మోసం చేసిందని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం వేంపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ యువతను, విద్యార్థులను నమ్మించి మోసగిం చడంలో వైసీపీ, టిడిపి కూటమి దొందూ దొందే నని చెప్పారు. యువత లేని నాడు నవత లేదు అన్నారు. నవత లేని నాడు నాగరికత లేదని మహాకవి దాశరథి అన్నాడని ఆయన చెప్పారు. ఈ వాస్తవాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ మొదటి నుండీ యువతకు పెద్ద పేట వేసినట్లు తెలిపారు. ఎక్కువ మంది యువతను ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యులను చేయాలన్న ఆలోచనతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓటు హక్కు కనిష్ట వయో పరిమితిని 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఖాళీగా వున్న ప్రభుత్వ ఉద్యోగాలను ఎప్పటికప్పుడు భర్తీ చేసేవని చెప్పారు. రాజీవ్ యువ కిరణాలు ద్వారా ప్రైవేటు రంగంలో లక్షలాది మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించడం జరిగిందని చెప్పారు. రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా లక్షలాది మందికి స్వయం ఉపాధి పథకాలు కూడ కల్పిం చిందని తెలిపారు. విద్యా ధనం సర్వధన ప్రధానం అన్న సూక్తిని నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చే వని చెప్పారు. పేద విద్యార్థులు కూడా కార్పొరేట్ స్థాయి ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్యను చదవాలన్న ఉద్దేశ్యంతో 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్షిప్ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ, టిడిపి ప్రభుత్వాలు యువతను, విద్యార్థులను నమ్మించి మోసగించినట్లు చెప్పారు. వైకాపా పార్టీ ప్రత్యేక హెూదా సాధించ కుండా, ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేయకుండా, జాబ్ క్యాలెం డరు విడుదల చేయకుండా, ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు, ఉపాధి కల్పించకుండా, స్వయం ఉపాధి పథ కాలు అమలు చేయకుండా యువతను మోసగిం చిందని చెప్పారు. జీవో 77 జారీ చేసి పీజీ కోర్సుల్లో విద్యా, వసతి దీవెనలు రద్దు చేసి పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసిందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం మరింతగా యువతను, విద్యార్థులను మోసం చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్య మంత్రి తొలిసంతకం చేసిన మెగా డీఎస్సీకే 9 నెలలైనా దిక్కు లేదని విమ ర్శించారు. 9నెలలైనా నిరుద్యోగ భృతి అమలు కాకపోవడంతో పాటు ఫీజు రీయంబర్స్ మెంటు, స్కాలర్షిప్ పథకాల క్రింద రూ 4,600 కోట్లు బకాయిలు ఉన్నట్లు చెప్పారు. వైద్య విద్యను ప్రైవేటు పరం చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ అలసత్వం కారణంగా రాష్ట్రం 2,500 ఎంబిబిఎస్ సీట్లను కోల్పోయిందని చెప్పారు.

# పది నెలల చిన్నారికి అరుదైన చికిత్స..!

## మింగిన ప్లాస్టిక్ మూతను వెలికి తీసిన డాక్టర్



**బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్:** బి.కోడూరు మండలం మరాటి పల్లెకు చెందిన అభం శుభం తెలియని10 నెలల చిన్నారి పక్కనే పడి ఉన్న సున్నపు ప్లాస్టిక్ డబ్బా మూతనుపాప మింగడంతో చిన్నారి గుక్క పెట్టి ఏడుస్తున్న విషయాన్నిగమనించిన తల్లిదండ్రులు ఆందోళన చెంది చిన్నారి పరిస్థితి విషమించడంతో బద్వేలు పట్టణంలోని లాస్విత (పాత మీనాక్షి రెడ్డి) హాస్పిటల్ నందు పాపకుచికిత్స కొరకు చేరుకోవడంతో అక్కడ ఉన్న ఆస్పత్రి సిబ్బంది తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ సిబ్బంది పాప పరిస్థితి డాక్టర్ పెంచలయ్యకు తెలియ జేయడంతో డాక్టర్ చిన్నారిని పరిశీలించి తల్లిదండ్రులకు ధైర్యం కల్పిస్తూ చిన్నారికి ఎలాంటి ఇబ్బంది జరగకుండా చాకచక్యంగా చిన్నారి మింగిన ప్లాస్టిక్ మూతను సునాయాసనంగా చికిత్స చేసి తీసి పాపను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడాడు. పాప గొంతులో నుంచి ప్లాస్టిక్ మూతను పాప గొంతులో నుంచి తీయడంతోతల్లిదండ్రులు ఊపిరిపించుకున్నారు అనంతరం డాక్టర్ పెంచలయ్యకు మా బిడ్డ ప్రాణాలు కాపాడినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలి- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ డిమాండ్



**గోపవరం, మేజర్‌న్యూస్ :** బద్వేల్ గోపవరం మండల తాసిల్దార్లకు దరఖాస్తులు ఇచ్చిన లిబరేషన్ పార్టీ నాయకులు నూతన రేషన్ కార్డుల జారీలో ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై ప్రభుత్వ పథకాలకు దూరమైన పేదలకు, కార్మికులకు తక్షణమే ఇంటి స్థలాలు ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేసే ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ డిమాండ్, బద్వేల్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో బద్వేలు మరియు గోపవరం మండల తాసిల్దార్‌లకు దరఖాస్తులతో కూడిన వినతి పత్రాలను ఈరోజు ఉదయం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు సంగటి చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వం సంవత్సరాల తరబడి నూతన రేషన్ కార్డుల మంజూరులో నిర్లక్ష్యం వహించడంతో వందలాది కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు దూరం కావాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్లక్ష్యం కారణంగానే ప్రభుత్వ పథకాలకు అర్హత ఉండి కూడా అర్హులు కాలేక ప్రభుత్వ పథకాలకు దూరమై తాము కష్టపడిన సొమ్ములో కడుపు ఎండబెట్టుకొని మిగిల్చుకున్న డబ్బులను బాడుగలు రూపంలో చెల్లించాల్సిన పరిస్థితి ఉన్నదని వారు విమర్శించారు. అలాగే నియోజకవర్గంలో కరువు విలైతాండవం చేస్తున్న తరుణంలో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి లేక యువత బద్వేల్ పట్టణానికి చేరుకొని వలసలు వచ్చి ఆటో కార్మికులుగా, వృత్తిదారులుగా, భవన నిర్మాణ కార్మికులుగా, చిన్నచిన్న తోపుడు బండ్లు వ్యాపారులుగా, వలస కూలీలుగా బతుకు బండి సాగిస్తున్నారని అలాగే గోపవరం మండల ప్రాంతంలో సెంచరీ పరిశ్రమ ఏర్పాటు కారణంగా అనేకమంది ఉపాధి రీత్యా పట్టణంలో స్థిరపడుతున్నారని వారందరూ కూడా రోజురోజుకు పెరుగుతున్న ఇంటి బాడుగలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన చేసి అర్హులైన పేదలు కార్మికులకు బద్వేల్ మండలం గుంతపల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 948/2,4 మరియు సెంచరీ పరిశ్రమ పక్కనే ఉన్న సర్వేనెంబర్ 1557 నందుగల ప్రభుత్వ భూములో కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఎన్టీఆర్ గృహాలకు కేటాయించి ఇంటి స్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలకు పిలుపునిస్తామని వారుహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు చంద్రమోహన్ రాజు, జకరయ్యనియోజకవర్గ నాయకులు అనిల్,రామరాజు, జయరామరాజు,మేరుగ చెన్నయ్య, చంద్రపాల్, నారాయణ, శివరాం, సూరి, జైపాల్, గాయాల చెన్నయ్య, నరసింహ, లూకయ్య,శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

## భూమిరెడ్డి ఉమాదేవి



**పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ :** శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ మంగళవారం వారి స్వగృహంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపులివెందుల నియోజకవర్గంలోని లబ్ధిదారులకు 14,58,091 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. లింగాల మండలం, బోనాల గ్రామానికి చెందిన దిద్దే కుంట లక్ష్మీనారాయణ రెడ్డి కి . 1,51,877 రూపాయలు, కామసముద్రం గ్రామానికి చెందిన దేవి రెడ్డి యోగేశ్వర్ రెడ్డికు 23,163 రూపాయలు, బోనాల గ్రామానికి చెందిన ముద్దలబోయిన గంగాదేవి కు .23,920 రూపాయలు, వేంపల్లి మండలం వేంపల్లి పట్టణానికి చెందిన కొట్టే నడిపి రెడ్డప్ప కు 1,51,376 రూపాయలు, తాళ్లపల్లి గ్రామానికి చెందిన గోకనపల్లి రాజేశ్వరి కు 1,60,000 రూపాయలు, తొండూరు మండలం మదూర్ గ్రామానికి చెందిన కొవ్వూరు రేణుకకు .20,000 రూపాయలు, కోకటం అమర్నాథ్ రెడ్డి కుమార్తెకు కు 20,500 రూపాయలు, సింహాద్రిపురం మండలం లోమడ గ్రామానికి చెందిన సంగిరెడ్డి అమరేశ్వర్ రెడ్డి కు.23,400/- రూపాయలు, పులివెందుల పరనం చెన్నారెడ్డి కాలనీకు చెందిన నేసే యోసేపుకు కు .75,250 రూపాయలు, పెద్ద కొండప్ప కాలనీకు చెందిన కుంజేటి లలితాదేవి కు 2,00,000/- రూపాయలు, రాజీవ్ కాలనీకి చెందిన చప్పిడి మల్లికార్జున రెడ్డికు 1,22,465 రూపాయలు ప్రశాంతి నగర్ కు చెందిన సగబాలశివాకు 1,13,338 రూపాయలు, అచ్చవెల్లి గ్రామానికి చెందిన వల్లపు రమేష్ బాబు కుమారుడికి 30,786 రూపాయలు, వెంకటాపురం గ్రామానికి చెందిన పులివెందుల వాణికు 13,350 రూపాయలు, ఎస్బిఐ కాలనీకి చెందిన పసుపులేటి శివకు 10,000/- రూపాయలు, కాకర్ల నాగేశ్వరమ్మకు 1,72,236 రూపాయలు, వేముల మండలం, వి.కొత్తపార్టీ గ్రామానికి చెందిన సర్ రెడ్డి ప్రకాష్ రెడ్డి కుమార్తెకు.1,21,080 రూపాయలు చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంఆర్ఎఫ్ నిధులు అందించడం జరుగుతుంది అన్నారు. మీ కుటుంబానికి ఆసరాగా... ఇంటి పెద్దగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం చేస్తున్న గొప్ప మానవతావాది మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బాధిత కుటుంబాల తరపున సీఎంకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జ మైసూరా రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**గ్యాస్ ఏజెన్సీలను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిబంధనలకు లోబడే.. గ్యాస్ సిలిండర్లను వినియోగదారులకు సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు హెచ్చరికలు జారీచేశారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ హాలులో.. జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో జేసీ అదితి సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పేదలకు వంటగ్యాస్ భారం కాకుండా.. దీపం-2 పథకం ద్వారా.. వంట గ్యాస్ సిలిండర్ ధర మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తూ.. సంవత్సరానికి 3 సిలిండర్లను ఉచితంగా అందిస్తోందన్నారు. ఈ నేపథ్యంలోరాష్ట్రంలో గ్యాస్ సరఫరా ఎలా జరుగుతోందన్న విషయమై.. ఇవీఆర్ఎస్ సర్వే నిర్వహిస్తోందన్నారు. అయితే. జిల్లాలో గ్యాస్ సరఫరాపై ప్రభుత్వానికి వినియోగదారుల నుండి అసంతృప్తి కరమైన సందేశాలు అందడం జరిగిందన్నారు. గ్యాస్ ఏజెన్సీలు సిలిండర్లను ఇంటికి సరఫరా చేసే సమయంలో డెలివరీ బాయ్స్ అదనపు ఛార్జీలను వినియోగదారుల నుండి వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు అందడంపై మొత్తాన్ని.. రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా పరిగణించడంతో వెంటనే.. క్షేత్ర స్థాయిలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు ద్వారా విచారించడం జరిగిందన్నారు. జిల్లాలో.. అదనపు చార్జీల వసూళ్లకు పాల్పడుతున్న 15 ఏజెన్సీలకు ఇప్పటికే నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. వారినుండి సంజాయిషీలను కూడా స్వీకరించడం జరుగుతోందన్నారు. నిబంధనలు ఉల్లంఘించే గ్యాస్ ఏజెన్సీలపై కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఎస్ఓ రెడ్డి చంద్రిక, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, పౌర సరఫరాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాలెపాడు సర్పంచ్ చెక్ పవర్ రద్దు

**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మాలెపాడు గ్రామ సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేస్తూ మంగళవారం డిపిఓ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్టిపిపి నుండి సి ఎస్ ఆర్ నిధులు, ఎంపీ నిధుల కింద మంజూరైన వాటర్ ప్లాంట్ మెయింటెనెన్స్ కోసం ఆర్టీపీపి నుండి మంజూరు చేసిన సుమారు 23 లక్షల రూపాయలు దుర్వినియోగం అయినట్లు తెలడంతో డిపిఓ చెక్ పవర్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 2021 -2024 సంవత్సరాల సంబంధించిన చెక్ పవర్‌లను ఈవోపిఆర్‌డికి అందజేస్తూ ఉత్తరువులలో తెలియజేశారు.

# వికలత్వ పరీక్షల నిమిత్తం రిమ్స్ లో వైద్య పరీక్షలు చేయించుకోవాలి : ఎంపీడీవో మహబూబ్ బీ



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని వికలాంగులు అంధులు, మానసిక రోగులు ఈనెల 12,13 తేదీలలోకడప రిమ్స్ లో, మానసిక రోగులు మార్చి నెల 27వ తేదీ ,ఐ ఎం హెచ్ కడప హాస్పటల్ నందు,చెవుడు కడప రిమ్స్ లో జరుగుతున్న పరీక్షలలో పాల్గొని వికలాంగులైన వారు కలిగిన వారు తగిన సర్టిఫికెట్ తీసుకొని వారికి ఇచ్చిన తేదీలలో కడప రిమ్స్ కు వెళ్లాలని ఎంపిడిఓ మహబూబ్ బీ పిలుపు ఇచ్చారు.

# కామసముద్రం గ్రామానికి నిన్న వచ్చిన ఎమ్మార్వో దేనికోసం వచ్చినట్టు...?

**ఫీల్డ్ వెరిఫికేషన్ కోసమా రహస్య సమావేశమా..?**

**పరదాలు, కుర్చీలతో స్టేజ్ వేశారు కాని ఎక్కడా కనిపించని ఎమ్మార్వో ..?**

**గ్రామంలోకి ఎమ్మార్వో వస్తే సమాచారం ఇవ్వరా!అని ప్రశ్నిస్తున్న అట్లూరు మండల ఉపాధ్యక్షుడు రాజవోలు వెంకట సుబ్బారెడ్డి , గ్రామ సర్పంచ్ ఆర్వి సుబ్బారెడ్డి**



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలంలోని కామసముద్రం గ్రామానికి మంగళవారం అట్లూరు మండల ఎమ్మార్వో సుబ్బలక్షుమ్మ వచ్చినట్లుగా ఆ గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు గ్రామానికి ఎందుకు వచ్చారో ఎందుకు వెళ్లారో అనేది తెలియడం లేదని గ్రామంలో ఎక్కడా కూడా దండోరా వేసి ప్రజలకు తెలియజేయలేదని అంటున్నారు గ్రామంలోకి వచ్చిన ఎమ్మార్వోకి పరదాలు కుర్చీలు బలాలతో స్టేజిను ఏర్పాటు చేశారు కానీ ఎమ్మార్వో అక్కడ లేదు ఎక్కడికి వెళ్ళినట్టు ఎందుకు వచ్చినట్టు గ్రామంలోకి ఎమ్మార్వో వస్తే ప్రజలకు తెలియాల్సిన అవసరం లేదా అని ప్రశ్నిస్తున్నారు ప్రజలు ప్రజలకు తెలియాలంటే వీఆర్ఏ ద్వారానో దండోరా చాటింపు వేపించి తెలపవచ్చు కానీ ఇక్కడ అదేం జరగలేదు స్థానిక టిడిపి నాయకుడు నీటి సంఘం అధ్యక్షుడు మీనాక్షి రెడ్డి ఇంటి నివాసంలోనే ఉదయం నుండి మధ్యా హ్నం దాకా అక్కడే ఉండి వెళ్ళిపోయినట్టు గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు ప్రభుత్వ అధికారులకు రాజకీయ నాయకులతో పనేముంటుంది ఏది ఏమైనా ప్రభుత్వ అధికారులు ఊర్లోకి వచ్చినపుడు ఎందుకొచ్చారో ప్రజలకు తెలియజేస్తే వారికున్న సమస్యలను విన్నవించుకొ పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ము ఖ్యంగా గత నెల డిసెంబర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రజల కోసం రైతన్నల కోసం భూ సమస్యల పరిష్కారానికి ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసింది ఆ రెవెన్యూ సదస్సులను అట్లూరు మండలంలో డిసెంబర్ నెల నుండి జనవరి 8వ తేదీ వరకు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో సదస్సులను ఎమ్మార్వో ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే కార్యక్రమాలన్నీ గ్రామంలో ఉండే పాఠశాల ఆవరణంలో మీటింగ్ లను ఏర్పాటుచేసి ప్రజలకు తెలియజేసే వారు కానీ ఇప్పుడు దానికి వ్యతిరేకంగా గ్రామంలో ఊర్లో ఉన్నటువంటి రామాలయం దగ్గర రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేస్తుండడంతో అక్కడ స్థలం లేకున్నా రెవెన్యూ సదస్సు అక్కడ పెట్టడంపై ప్రజలు అస హనం వ్యక్తం చేస్తున్నారు కానీ ఆ కార్యక్రమాన్ని మొదలు ఏది ప్రభుత్వం అధికారుల ద్వారా ఏ కార్యక్రమాన్ని మొదలుపెట్టిన కూడా స్కూల్ పాఠశాల ఆవరణంలో అయితే సౌకర్యవంతంగా అందరికీ అనుగుణంగా అనుకూలంగా ఉంటుందని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు నేటి దినపత్రిక సూర్య విలేకరి ఎమ్మార్వో విజిట్ పై ఆమెను వివరణ కోరగా గతంలో ఏదైతే రెవెన్యూ సదస్సుల ద్వారా అర్జీలు పెట్టుకున్న తొమ్మిది మందికి భూ సమస్యలను పరిష్కారం చేయడం జరిగిందని ఎండార్స్మెంట్ పత్రాలను వారికి ఇచ్చి వారి భూములను ఫీల్డ్ విజిట్ చేయడానికి రావడం జరిగిందని వీఆర్వో దస్తగిరి గ్రామ సర్వేయర్ లతో కలిసి భూములను పరిశీలించామని గ్రామసభ పెట్టలేదని అందువల్లనే ప్రజలకు స్థానిక సర్పంచ్, మండల ఉపాధ్యక్షుడు లకు సమాచారం ఇవ్వలేదన్నారు భూ సమస్య కోసం ఒక రైతు రావడం జరిగిందని ఆఫీసుకు వచ్చి అర్జీ ద్వారా సమస్యను తెలియజేయాలనీ ఆయనకు తెలపడం జరిగిందని తెలిపారు అట్లూరు మండల ఉపాధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ ఆర్ వి సుబ్బారెడ్డి, రాజవోలు వెంకటసుబ్బారెడ్డి లు ఎమ్మార్వో విజిట్ పై మాట్లాడుతూ ఎమ్మార్వో ఎందుకొచ్చారో ఎందుకు వెళ్లారో కూడా మాకు తెలియదని కనీసం గ్రామంలోకి ఎమ్మార్వో వస్తున్నారని సమాచారం ఇవ్వలేదన్నారు గ్రామాల్లోకి ఎమ్మార్వోలు ప్రభుత్వ అధికారులు వచ్చినప్పుడు ప్రజాప్రతినిధులైన మాకు సమాచారం ఎందుకు ఇవ్వడం లేదు ఎందుకు ఇవ్వరు ప్రభుత్వ అధికారులుగా ఉన్న మీరు రాజకీయాలతో సంబంధం ఏముంది టిడిపి నాయకులతో పనేముందనీ ఇప్పటినుండి ఏదైనా కూడా ప్రభుత్వ అధికారులు మీటింగ్ పెట్టాలన్న ప్రజలకు తెలియజేయాలని దండోరా చాటింపు వేసి తెలియజేయాలని పేర్కొన్నారు